# ప్రజాజ్యోతి

## నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 16 | మార్చి | 2025 | పేజీలు: 3


## విద్యార్థులు ఆందోళనకు గురి కాకుండా

# పరీక్షలు రాయాలి

### కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 15** పదవ తరగతి విద్యార్థులు ఆందోళనలకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారము పిట్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. పదవ తరగతి గదిలోకి వెళ్ళి విద్యార్థుల చదువును ఆరా తీసి, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ సంవత్సరం వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు పాఠాలు శ్రద్ధగా విని, అర్థం చేసుకోవాలని, సందేహాలుంటే ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించి,వారిని అర్థం అయ్యేలా ప్రత్యేక తరగతులు

..మిగతా 2లో




## ఫైనాన్స్ వేధింపులతో వ్యక్తి

# గుండెపోటుతో మృతి

### రోజురోజుకు మితిమీరిపోతున్న ఫైనాన్స్ ఆగడాలు
### అధిక వడ్డీలతో నిలువునా దోపిడీ చేస్తున్నారని..?
### గతంలో ఫైనాన్స్ కంపెనీల ద్వారా ఎందరో బలి..?
### ఇలాంటి ఫైనాన్స్ కంపెనీలపై ప్రభుత్వ చర్యలు లేనట్టేనా..?

**రామారెడ్డి మార్చ్ 15 (ప్రజా జ్యోతి)** ఫైవ్ స్టార్ ఫైనాన్స్ వేధింపులు భరించలేక రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామానికి చెందిన చిదుర విట్టల్ గుండెపోటుతో మృతి.? మృతుడు చిదుర విట్టల్ గత కొంత కాలం క్రితం ఫైనాన్స్ తీసుకున్నాడని అయితే ఇటీవల ఫైనాన్స్ కంపెనీ బాధలు భరించలేక వారి కక్ష సాధింపు చర్యల వలన గుండెపోటు వచ్చింది అని ? హైదరాబాదులో చికిత్స పొందుతూ నిన్న మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా విట్టల్ భార్య చిదుర నాగరాణి, మృతుడి తమ్ముడు చిదుర పాండు, గ్రామానికి చెందిన వడ్ల రత్న చారి, సాయవ్వ , రఘుపతి రెడ్డి మాట్లాడుతూ గత నాలుగు ఐదు రోజుల క్రితం ఫైవ్ స్టార్ ఫైనాన్స్ వాళ్ళు ఇంటికి వచ్చి ,ఇంటికి కలర్ వేసి వేలం పాట వేస్తామని పక్కవారికి చెప్పడం గ్రామంలో చాలా మందితో అన్నారని, ఇట్టి విషయం తో చిదుర విట్టల్ కు చెప్పడంతో గుండెపోటు రావడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ తీసుకెళ్లడం జరిగింది. శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందడం జరిగిందని, మృతి కి గల కారణం ఫైవ్ స్టార్ ఫైనాన్స్ వారు కారణమని అన్నారు..? ఫైవ్ స్టార్ ఫైనాన్స్ బాధలు తట్టుకోలేక గుండెనొప్పి రావడం జరిగిందని, ఫైవ్ స్టార్ ఫైనాన్స్ వేధింపులు రోజురోజుకు పెరుగుతున్నాయని, ఫైవ్ స్టార్ ఫైనాన్స్ వాళ్లు కనీసం ఇన్సూరెన్స్ కూడా చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడు సంవత్సరాల క్రితం స్టార్ ఫైనాన్స్ లో 7 లక్షల రూపాయలు తీసుకుంటే , ఇంకా 9లక్షలు అప్పు కట్టాలని అంటున్నారని, కట్టాల్సింది మాత్రం రెండు లక్షలు మాత్రమే ఉంటాయని మృతుడు భార్య తెలుపుతూ ఫైనాన్స్ కంపెనీ వాళ్లు వడ్డీ ,చక్రవడ్డీ ,బారువడి అన్ని కలిపి వసూలు చేస్తున్నారని, ఒకవేళ కట్టకపోతే ఇంటిని వేలం పాట వేసి కట్టించుకుంటా మని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. అధికారులు ఫైవ్ స్టార్ ఫైనాన్స్ వారి పైన చర్యలు తీసుకొని మృతి చెందిన కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

## భరోసా కేంద్రాన్ని

# సందర్శించిన జిల్లా ఎస్పి

**మహిళలకు అండగా భరోసా కేంద్రం**
**తక్షణమే బాధితులకు సూచనలు, సలహాలు, సహాయం అందించాలి**
**జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర ఐపీఎస్**



2



2

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



## భరోసా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పి

**మహిళలకు అండగా భరోసా కేంద్రం**

**తక్షణమే బాధితులకు సూచనలు, సలహాలు, సహాయం అందించాలి**

**జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర ఐపీఎస్**

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 15.** లైంగికదాడికి గురైన బాధితురాలు ఫిర్యాదు చేసినప్పటి నుంచి కేసు ట్రయల్ కు వచ్చే వరకూ, పరిహారం ఇప్పించేవరకూ భరోసా సెంటర్ అండగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర అన్నారు. శనివారం వడ్లూరు రోడ్డు కు గ్రీన్ హోమ్ లో గల భవనంలో వున్న భరోసా సెంటర్ ను జిల్లా ఎస్పి సందర్శించారు. పోక్సో చట్టం పరిధిలోకి వచ్చే కేసుల్లోని బాధిత మహిళలను అక్కున చేర్చుకుని వారికి వైద్యుడు, సైకాలజిస్టు, పోలీసులు సహాయం చేయడం, ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పించడం వంటి సేవలతో బాధితులకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో 'భరోసా' కేంద్రం పని చేస్తుందని అన్నారు. బాధితులు రాగానే సత్వర న్యాయానికి కృషి చేస్తారని పెర్కొన్నారు. లైంగిక దాడులకు గురైనా బాధితులకు భరోసా కల్పించడంతో పాటు వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. జిల్లాలో ఎక్కడైనా పోక్సో, లైంగికదాడుల కేసులు నమోదు కాగానే బాధితులను నేరుగా భరోసా సెంటరుకు తీసుకొస్తున్నామన్నారు. తక్షణమే బాధితులకు సూచనలు, సలహాలు అందించాలని అధికారుల ను, సిబ్బందిని ఆదేశిస్తున్నామని పేర్కొన్నారు. బాధితులకు న్యాయపరమైన సూచనలు అందించి, వారికి ఎవరూ లేనప్పుడు భరోసా సెంటర్ లో ఆశ్రయం కల్పించాలన్నారు. వీటితో పాటు ఈ భరోసా సెంటర్లు బాధితులకు నైపుణ్యాలను నేర్పించి, వారిని సమాజంలో ఉన్నతంగా జీవించేలా దోహదపడుతుందన్నారు. అందుబాటులో వున్న లీగల్, మెడికల్, చిన్నారుల కౌన్సెలింగ్ గదులు, స్టేట్మెంట్ రికార్డు సమావేశ గదులను పరిశీలించిన ఎస్పి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి కె. నరసింహా రెడ్డి , జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, భరోసా సెంటర్ యస్ఐ జ్యోతి, భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**నాగిరెడ్డిపేట్,మార్చి 15(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామంలో శనివారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా తాండూర్ గ్రామానికి రూ.15 లక్షలు మంజూరయ్యాయని దాంట్లో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సహకారంతో సిసి రోడ్డు పనులకు నిధులు మంజూరు చేశారని తెలిపారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోందని చెప్పారు గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం కోసం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నిబద్ధతతో ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దీవిటి కిష్టయ్య,గ్రామ అధ్యక్షులు ముత్యోల్ల దేవకుమార్ నాయకులు సంజీవులు,ప్రభాకర్ సంగయ్య,హైమాద్,సాయిలు భూమా రవి గౌడ్, మధు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆందోళనకు గురి కాకుండా పరీక్షలు రాయాలి





**మొదటి పేజీ తరువాయి...**

నిర్వహించాలన్నారు. గత సంవత్సరం ఏ విదంగా ఉత్తీర్ణత సాధించారో, ఈ ఏడాది ఉత్తీర్ణ శాతం లక్ష్యంగా పెట్టుకోవాలని తెలిపారు. ఇంగ్లీష్,మాథ్స్ క్లాస్లో స్వయంగా బోర్డుపై రాస్తూ విద్యార్థులను పరీక్షించారు. విద్యార్థులు కృషితో చదివితే మంచి ఫలితాలు సాధిస్తారన్నారు. బాల్యవివాహాలు అనర్థాలు అన్న అంశాలపై పోస్టర్లు తయారు తయారు చేయించారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని కృషి చేయాలని అన్నారు. అనంతరం విద్యార్థులు కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉన్న 7 వ నెంబరు అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రంలో ఉన్న చిన్నారుల ప్రతిభను ఆయన పరీక్షించారు. వారి నృత్యాలను తిలకించారు. అంగన్వాడి పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయి అన్నారు. చిన్నారుల హాజరు పట్టిక పరిశీలించి అసహనం వ్యక్తం చేశారు. అంగన్వాడి సెంటర్లో పిల్లల సంఖ్య 14 ఉండగా, ప్రతిరోజు 14 మంది పిల్లల హాజరు వేయడం వలన అసహనం వ్యక్తంచేశారు. ప్రతిరోజు అంగన్వాడీల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని, సూపర్వైజర్లు సిడిపిఓలు తనిఖీలు నిర్వహించాలన్నారు. గ్రామపంచాతీ కార్యాలయాన్ని సందర్శించారు. ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా విద్యా అధికారి రాజు, విద్యాశాఖ సమన్వయకర్త వేణుగోపాల్, మండల విద్యాధికారి దేవి సింగ్, సిడిపివోలు సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే మహా ధర్నా జయప్రదం చేయండి

### సిఐటియు పిలుపు

**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 15** తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్. సిఐటియు. కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగే కలెక్టరేట్ ముందుఈ నెల 17,18 తేదీలలో 48 గంటల ధర్నా,వంట వార్పు కార్యక్రమాన్నికి కామారెడ్డి జిల్లాలోని అంగన్వాడీ టీచర్స్ మినీ టీచర్స్, హెల్పర్స్ ప్రతి ఒక్కరూ. అంగన్వాడి సెంటర్స్ మొత్తం బంద్ పెట్టి మహాధర్నా కార్యక్రమంలో ప్రతి ఒక్క టీచర్ హెల్త్ పాల్గొనాలని. అంగన్వాడీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సురేష్ ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ....అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యేలకు, మంత్రులకు అనేక సందర్భాలలో వినతి పత్రాలు ఇచ్చిన కానీ ప్రభుత్వం స్పందించట్లేదు అందుకే అంగన్వాడి యూనియన్ రాష్ట్ర కమిటీ తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందు ఈ నెల 17,18 తేదీలలో 48. గంటల ధర్నా వంటవారపు కార్యక్రమం నిర్వహించాడానికి పిలుపునిచ్చింది. కావున రాష్ట్రప్రభుత్వం ఇప్పటికైనా అంగన్వాడీలకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలని. అంగన్వాడి ఉద్యోగులు అందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా




గుర్తించి కనీస వేతనం. 26 వేల చెల్లించాలని కోరారు. నూతన విద్యా విధానాన్ని అంగన్వాడి కేంద్రాలలో అమలు చేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని. పీఎం శ్రీ. పథకాన్ని. ప్రీ ప్రైమరీ స్కూల్ విధానాన్ని,అంగన్వాడీలో నిర్వహించే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని. రిటైర్మెంట్ అయినా అంగన్వాడికి టీచర్లకు హెల్పర్లకు. ప్రభుత్వం ప్రకటించిన టీచర్ కి రెండు లక్షలు. హెల్పర్ కు లక్ష రూపాయలు బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలని. రిటైర్మెంట్ అయిన అంగన్వాడీ టీచర్,హెల్పర్లకు. ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని. అంగన్వాడీలలో పెరిగిన ధరలకు అనుగుణంగా ఆరోగ్య లక్ష్మి, మేను చార్జీలు పెంచాలి. పెండింగ్ లో ఉన్న. డి ఏ డి ఏ లను. వెంటనే విడుదల చేసి ఇవ్వాలని. అంగన్వాడీలకు సంబంధం లేని,ప్రభుత్వం వేరే ఇతర పనులకు, సర్వేలకు. మినహాయించాలని అన్నారు . అంగన్వాడి కేంద్రం భవనాలు. మంజూరు చేయాలని. ప్రతి అంగన్వాడి సెంటర్లలో. టాయిలెట్స్. మరియు. విద్యుత్ సౌకర్యం కల్పించాలని. తదితర సమస్యలు పరిష్కరించాలని చేసే ఈ మహా ధర్నా కార్యక్రమంలో కామారెడ్డి జిల్లాలో ఉన్న అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అందరూ పాల్గొని విజయవంతం చేయాలని. అంగన్వాడి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు. వి. సురేష్. ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు.

# సామాజిక సేవా రంగంలో ఉగాది పురస్కారం అందుకున్న తాండూర్ వాసి

నాగిరెడ్డిపేట్,మార్చి15(ప్రజాజ్యోతి) వివిధ రంగాల్లో కృషి చేసిన వారికి మయూరి సంస్థ వారు అందించే ఉగాది పురస్కారాలలో భాగంగా తాండూరు గ్రామ వాసికి అందించడం జరిగింది.ఈ సందర్బంగా నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామానికి చెందిన కొమ్మ దత్తయ్య సామాజిక సేవా రంగాల్లో కృషి చేసినందుకు గాను అలాగే వివిధ రంగాల్లో ఉన్న కళా ప్రావీణ్యానికి ఈ పురస్కారాన్ని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించారు ఈ సందర్బంగా సినీ ఆర్టిస్ట్ కార్తిక్ చేతుల మీదుగా పురస్కారం అందించారు. ఈ కార్యక్రమంలో సినీ ఆర్టిస్టులు విక్రమాదిత్య, వనిత రెడ్డి, వివిధ రంగాల చెందిన ప్రముఖులు ఉన్నారు.దత్తు పురస్కారం అందుకోవడంపై గ్రామస్తులు,స్నేహితులు అభినందించారు.




# త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తాం

**ఎల్లారెడ్డి మార్చి 15( ప్రజా జ్యోతి)** కోనుగొలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ ఎగుల నర్సింలు పేర్కొన్నారు. శనివారం సొసైటీ కార్యాలయంలో పాలకవర్గంతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ఏర్పాటుపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. దళారుల వ్యవస్థ లేకుండా రైతులకు స్వయంగా న్యాయం చేయాలని ఉద్దేశంతోటే గ్రామీణ ప్రాంతాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని చెప్పారు. కార్యక్రమంలో డైరెక్టర్లు నాగం గోపికృష్ణ, సుఖేందర్ రెడ్డి, బాల్ రాజ్, అజ్మేరా లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్-1లో ఉత్తమ మార్కులు సాధించిన ఉపాధ్యాయుడికి ఘనంగా సన్మానం



**రెంజల్, మార్చి 15(ప్రజాజ్యోతి):** రెంజల్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నటువంటి వినోద్ కుమార్ గ్రూప్ 1 ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించడంతో ఆయనను మండల ఎంఈఓ ఆంజనేయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక పక్కన ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూనే గ్రూప్ వన్ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించడం అనేది చాలా గొప్ప విషయం అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మాజీ జిల్లా అధ్యక్షుడు శంకర్, పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, ప్రధాన కార్యదర్శి కిషోర్, ఈశ్వర్, కరీం, శ్రీనివాస్,స్వప్న, రాజేంద్ర ప్రసాద్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



# రామాలయ పునర్నిర్మాణానికి విరాళాల వెల్లువ

**రెంజల్, మార్చి 15(ప్రజాజ్యోతి):** రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో ఇటీవల పునర్మిస్తున్న రామాలయానికి భారీ విరాళాలు వెల్లు వెత్తాయి. ఈ సందర్భంగా రామాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ సాటాపూర్ గ్రామంలో ఇటీవల పూన నిర్మిస్తున్న రామాలయానికి ఆయా గ్రామాల నుండి దాతలు విరాళాలు సమర్పించారు. ఇందులో భాగంగా పెగడపల్లి గ్రామస్తులు పోతిరెడ్డి 10000 రూపాయలు,వేణు 5000రూపాయలు, రాజిరెడ్డి 10100రూపాయలు, మద్ది సుదర్శన్ 10000 రూపాయలు, చిన్న రాజిరెడ్డి 5000రూపాయలు, గుండారం శంకర్ 11100రూపాయలు, లక్ష్మణ్ 5500రూపాయలు, మోహన్ 5000రూపాయలు, తిరుపతి రెడ్డి 25000 భూలక్ష్మి క్యాంపు, వెంకట్ రెడ్డి 5000రూపాయలు కొత్వాల్ సాయిలు 10100 రూపాయలు సాటాపూర్, గోసం సాయిలు 15500రూపాయలు సాటాపూర్, సురేందర్ గౌడ్, 5100 బాగేపల్లి, ఆకుల దేవిదాస్ 11000 కళ్యాపూర్, కృష్ణ రెడ్డి 5100రూపాయలు ఇచ్చారు. దాతలందరికి సాటాపూర్ గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు నితిన్, గంగారాం, కుర్మా సాయిలు, ప్రేమ్ కుమార్, కొత్వాల్ సాయిలు, బొడ్డోల సాయిలు, గోసం సాయిలు,భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.